

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

తెలుగుదేశం ఆధికారంలోకి రాగనే ప్రతి మండల కేంద్రంలోనూ 'అన్న' క్యాంటీన్‌లు ప్రారంభిస్తాం. సంక్షేమ పథకాలను పారదర్శకంగా అర్హులందరికీ అందిస్తాం



వాతావరణం

31° 24°- 32° గాలిలో తేమ 86%

పొడిగానే ఉంటుంది

| బుధ | గురు | శుక్ర |
|---|---|---|
| 31° | 32° | 34° |

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# నిత్యయవ్వనుడు

## చంద్రబాబు సంకల్పమే రాష్ట్రానికి రక్ష

చంద్రబాబు వంటి నాయకుడు తెలుగు ప్రజలకు ఒక వరం. రోజుకు 18 గంటలపాటు పని, అను నిత్యం ప్రజానీకంలో మమేకం, ఎన్నికల వ్యూహాలు, పార్టీ సమీక్షలు, ప్రజా సమస్యలపై పోరాటాలు, రాష్ట్ర పర్యటనలు, బహిరంగ సభల్లో ప్రసంగాలు, మధ్యమధ్యలో నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం, విరామమెరుగని పయనం. ఇదంతా ఏడు పదుల పైబడి వయసున్న చంద్రబాబు దైనందిన కార్యక్రమం అంటే ఎవరికైనా నమ్మశక్యం కాదు. కానీ ప్రతిరోజూ మన కళ్లముందు ఆవిష్కృతం అవుతున్న పచ్చినిజం. చంద్రబాబు వయసుపై విమర్శలు చేసేవారికి ఆయన చేతలే సమాధానం చెబుతాయి. ఏవిధమైన స్వార్థానికి తావు లేకుండా, రాష్ట్ర భవిష్యత్ కోసమే అనుక్షణం పరితపించే చంద్రబాబుకు సంకల్పమే తోడుగా నిలిచింది. చంద్రబాబు ఎప్పుడూ నవయువకుడే. చంద్రబాబు ఆలోచనలు, వ్యూహాలు, ప్రణాళికలతో పోటీపడలేక మూడు పదులైనా దాటని యువనాయకులు సైతం చేతులెత్తేసిన సందర్భాలు ఎన్నో వున్నాయి. భావితరాల బంగరుభవిత కోసం పరితపించే చంద్రబాబుతో నేటి తరం పోటీ పడలేకపోతుంది అనటం అతిశయోక్తి కాదు. విజన్ 2020 డాక్యుమెంట్ రూపకల్పన చేసినప్పుడు ఎంతోమంది అవహేళన చేశారు. తదనంతర కాలంలో దాని ఫలితాలు చూసి వారి నోళ్ళు మూగబోయాయి. చంద్రబాబు ఆలోచనలు రానున్న తరాలకు సైతం మార్గదర్శనం అవుతాయనటలో సందేహంలేదు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో రంగాలలో వయసు పైబడిన వారు సాధించిన, సాధిస్తున్న, విజయాలను అందుకోవటం నేటి తరానికి సాధ్యం కావటం లేదు. అందుకే ఒక వ్యక్తి పనితనానికి, సామర్థ్యానికి వయసు ప్రామాణికం కాదన్న సత్యాన్ని గ్రహించాలి. అందులోనూ చంద్రబాబు వంటివారి విషయంలో ఆవిధంగా ఆలోచించే సాహసం అస్సలు చేయకూడదు. చంద్రబాబు శారీరకంగా, మానసికంగా, మేధోపరంగా ఎంతో దృఢంగా వుంటారు. చంద్రబాబు లోని సంకల్పబలం ఆయన మేధో శక్తికి అనుక్షణం పదును పెడుతున్నది. చంద్రబాబు సంకల్పబలమే రాష్ట్రానికి శ్రీరామరక్ష గా వుంటుంది.

> వ్యక్తి సామర్థ్యానికి వయసు గీటురాయి కాదు. వర్తమానంలో వివిధ రంగాలలో రాణిస్తున్న వారంతా వయసురీత్యా ఏడు పదుల పైబడిన వారే. టిడిపి అధినేత చంద్రబాబు వయసుపై వస్తున్న విమర్శలు అవి చేసేవారి దిగజారుడుతనాన్ని సూచిస్తున్నాయి.

LISTEN WATCH

అభిప్రాయం

అభద్రతా భావంతోనే వైసీపీ శ్రేణులు టిడిపిపై దాడులు చేస్తున్నాయా?



| అవును | కాదు | చెప్పలేం |
|---|---|---|
| 94% | 2% | 4% |

రేపటి ప్రశ్న : ఏపిలో అప్పుల ప్రమాదకర స్థాయికి చేరాయని భావిస్తున్నారా?

చైతన్య దీపిక




ఏంటాలోచిస్తున్నారు? ఇప్పటినుంచీ ఫిరాయిద్దామనా? లేదా దగ్గరలో చేసి ఖంపయిపోదామనా!?

## అప్పుల ఊబిలో ఏపి: కేంద్రం వెల్లడి

ఆంధ్రప్రదేశ్ అప్పుల ఊబిలో కూరుకు పోయింది. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా ఈ వాస్తవాన్ని వెల్లడించింది. బడ్జెట్ లెక్కల ప్రకారం 2018లో ఏపి అప్పులు రూ.2,29,333.8 కోట్లు ఉంటే ప్రస్తుతం ఆ మొత్తం రూ.3,60,333.4కోట్లకు చేరుకుంది. లోకసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు జావాబుగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్‌చౌదరి ఈ వివరాలు వెల్లడించారు. ఏపిలో అప్పుల శాతం 2017-18లో గతంతో పోలిస్తే 9.8కి తగ్గింది. 2020-21నాటికి 17.1శాతంకి పెరిగింది. ఏపి స్థూల జాతియోత్పత్తిలో అప్పుల శాతం గత 3ఏళ్లుగా పెరుగుతోంది. టిడిపి ఆధికారంలోకి వచ్చే నాటికి 2014లో రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి 42.3 శాతం ఉంది. ఆ తర్వత భారీగా తగ్గుముఖం పట్టింది. 2015లో కేవలం 23.3 శాతంగా నమోదైంది.

కొత్త సొబగులతో చైతన్యరథం

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబో తోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

ఉత్తరాంధ్ర పేజీ 2



దళితులకు న్యాయం చేయని ఎమ్మెల్యే వంగలపూడి అనిత

అమరావతి పేజీ 4



నారా లోకేష్ దాతృత్వం పేదరాలికి ఇల్లు నిర్మాణం

ప్రజావాణి పేజీ 9



రాష్ట్రంలో ఫ్యాక్షన్ పాలన అమలు చేస్తున్న జగన్: కొల్లు

ప్రత్యేకం పేజీ 14



పుంగనూరులో చల్లా జన్మదిన వేడుకలు

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/



టిడిపి ఎదుగుదల చూడలేని వైసిపి నేతలు, మాచర్లలో దాడులకు తెగబడ్డారు. ప్రభుత్వంపై అసమ్మతి పెరుగుతున్న కారణంగానే ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడుతున్నారు.

– గిడ్డి ఈశ్వరి, మాజీ ఎమ్మెల్యే పాడేరు



# యువత భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టారు

- రాష్ట్రంలో పేదల బతుకులు అస్తవ్యస్తం
- ఎస్ కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

రాష్ట్ర యువత భవిష్యత్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అంధకారంలోకి నెట్టారని శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆరోపించారు. శృంగవరపుకోట నియోజకవర్గం, లక్కవరపుకోట మండల కేంద్రంలో టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'యువతపై గంజాయి ప్రభావం' కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రం గంజాయి, మాదకద్రవ్యాల సరఫరాకు అడ్డాగా మారిందని ఆరోపించారు. వైసిపి పాలనలో అభివృద్ధి కుంటుపడిందని, పేదల బతుకులు అస్తవ్యస్తంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త పరిశ్రమలు స్థాపించకపోవడంతో యువత ఉపాధి లేక నిరుద్యోగులుగా మారారని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో సీఎం జగన్‌కు యువత తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని, చంద్రబాబు నాయకత్వం కోసం యువకులంతా తమవంతు కృషి చేయాలని, రాష్ట్రంలో గల 175 అసెంబ్లీ సీట్లు తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకునేలా కీలక పాత్ర పోషించాలని ఆమె పిలుపునిచ్చారు.

## వైసిపి పాలనలో గిరిజన ప్రాంతాల అభివృద్ధి ఎక్కడ?

వైసిపి ప్రభుత్వ మూడున్నరేళ్ల పాలనలో గిరిజన ప్రాంతాలు ఎక్కడా అభివృద్ధి చెందలేదని పాడేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి తెలిపారు. గూడెం కొత్త వీధి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ముక్కల రమేష్ ఆధ్వర్యంలో వంచులు పంచాయతీ వి. చెర్లపల్లి, జర్రెల పంచాయతీ జర్రెల, మొండిగడ్డ పంచాయతీ కోటకొండ, గింజంగి గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. గిడ్డి ఈశ్వరి ఇంటింటికి తిరుగుతూ ప్రజాభిప్రాయ పత్రాలపై సమస్యలు రాసుకున్నారు.

ఆహ్వానం

### టిడిపిలో భారీగా చేరికలు

ఈ సందర్భంగా వైసిపి, సిపిఎం, కాంగ్రెస్ పార్టీల నుంచి 120మంది టిడిపిలో చేరారు. వారిని ఈశ్వరి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమన్నారు. చంద్రబాబు మళ్లీ సీఎం అవుతారని ఆమె స్పష్టం చేశారు.




### దళితులకు న్యాయం చేయని ఎమ్మెల్యే: వంగలపూడి అనిత

పాయకరావుపేట నియోజకవర్గంలో దళితులకి వేల రూపాయలు  కరెంట్ బిల్లులు రావడాని నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహం నుండి విద్యుత్ కార్యాలయం వరకు తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో దళితులు, టీడీపీ శ్రేణులు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ దళిత ఓట్లతో నెగ్గి ఎమ్మెల్యే అయిన వ్యక్తి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పేదల విద్యుత్ కనెక్షన్ అధికారులు తొలగించడంతో వారు చీకట్లో  మగ్గుతుంటే దళిత ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని అనిత ప్రశ్నించారు. పూట గడవని పేద దళితుల నుండి 30 వేలు, 40 వేలు, 50 వేలు కరెంట్ చార్జీలు అధికారులు వసూలు దారుణం అన్నారు. ఇప్పటికే చాలా మంది  దళితులు విద్యుత్ బకాయిలు చెల్లించ లేదని అధికారులు విద్యుత్ నిలిపి వేయడం ఘోరమని విమర్శించారు. న్యాయం జరిగే వరకు ఎవరూ విద్యుత్ బిల్లులు చెల్లించరని ఆమె హెచ్చరించారు.



LISTEN

పలాస టిడిపి కార్యాలయంలో ఎన్ఆర్ఐ మహిళ కృష్ణప్రియ, విజేత ఆధ్వర్యంలో సోమవారం నియోజకవర్గ మహిళా నేతలతో ముఖాముఖి నిర్వహించారు. ఈకార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మార్పు ఎప్పుడు

ఇలాగైతే ఎలా

### ధరల పెరుగుదలతో తప్పని అవస్థలు

నిత్యావసరాల ధరల పెరుగుదలతో పేదలు అవస్థలు పడుతున్నారని నెల్లిమర్ల మండల టిడిపి అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్ తెలిపారు. నెల్లిమర్ల మండలం గొల్లపేటలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. ఆనంద్ కుమార్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో అర్హుల పింఛన్లు, రేషన్‌కార్డులు తొలగించడం తగదన్నారు. రేషన్ పంపిణీలో అన్ని సరుకులు ఇవ్వాలని, సకాలంలో పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

ఇదేం పాలన

### వైసిపి పాలనలో పేదల బతుకులు అగమ్యగోచరం

నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి, కొండపేట, జరజాపుపేటలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. నగర పంచాయతీ టిడిపి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి మాట్లాడుతూ ప్రజల సమస్యలు ప్రభుత్వానికి తెలియజేయడానికే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. వైసిపి పాలనలో పేదల బతుకులు అగమ్యగోచరంగా మారాయని, వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు.

పిలుపు

### అరాచక పాలనకు చరమగీతం పాడాలి

అరాచక పాలనకు చరమగీతం పాడాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ పిలుపునిచ్చారు. గజపతినగరం మండలం పురిటిపెంట పంచాయతీ పరిధిలో గల షరాబులకాలనీలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. సీఎం జగన్ ప్రారంభం నుంచి కక్ష సాధింపు చర్యలతో పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబు రావాలన్నారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

రాష్ట్రంలో వైసిపి దుష్ట పాలన సాగిస్తోంది. అరాచకాలు, దౌర్జన్యాలు చూసి ప్రజలు ఛీ కొడుతున్నారు. రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతోనే ఈ దాడులు.

-ఎంఏ షరీఫ్, శాసనమండలి మాజీ చైర్మన్



# రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన అప్పుల ఊబిలో ఏపీ: యనమల

-రూ.8.50 లక్షల వేల కోట్లు అప్పు

-జ్యోతుల నవీన్ పాదయాత్ర ప్రారంభం

జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ జగ్గంపేట మండల పాద యాత్ర ప్రారంభమైంది. మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే చినరాజప్ప తదితరులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. యనమల రామకృష్ణుడు, చిన రాజప్ప, బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని, ఆర్థిక వ్యవస్థ కుంటుపడిందని, ఇప్పటికే 8.5 లక్షల వేల కోట్ల రూపాయలు అప్పుల ఊబిలో రాష్ట్రం కూరుకుపోయిందని అన్నారు.



LISTEN

జగ్గంపేట మండలంలో ప్రారంభమైన జ్యోతుల నవీన్ పాదయాత్ర ఇర్రిపాక, మామిడాడ, నరేంద్ర పట్నం గ్రామాల్లో సాగింది. యనమల రామకృష్ణుడు, చిన రాజప్ప, బండారు సత్యనారాయణ మద్దతు తెలిపారు.

## సంక్షిప్తం

ఆవేదన

### మాచర్ల ఘటనకు వైసిపి అరాచకాలే కారణం

మాచర్లలో దోటు చేసుకున్న అల్లర్లకు వైసిపి అరాచకాలే కారణమని టిడిపి బిసి సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాస రావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో తన నివాసం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. మాచర్ల ఘటనపై నిరసన వ్యక్తం చేసేందుకు వెళ్లిన టిడిపి నేతలను పోలీసులు అరెస్టు చేయటం అన్యాయం అన్నారు. వైసిపి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని శ్రీనివాసరావు అన్నారు.

అసహనం

### టీడిపి ఆదరణ చూసి ఓర్వలేకే వైసిపి దాడులు

తెలుగుదేశంపార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేని వైసిపి నాయకులు టీడిపి నాయకులపై దాడి చేసి కేసులు పెడుతున్నారని భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి తెలిపారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని, ఇందుకు నిదర్శనమే మాచర్ల సంఘటన అన్నారు. జగన్ పాలనపై ప్రజా వ్యతిరేకత, చంద్రబాబు సమావే శాలకు వస్తున్న జనవాహిని చూసి వైసీపీ నాయకులు పథకం ప్రకారం దాడులు చేస్తున్నారు.

మోసం

### ప్రజల మనస్సు గెలిచిన నాయకుడు రామ్మోహన్

ప్రజల మనసును గెలుచుకున్న నాయకుడు కింజరపు రామ్మోహన్‌నాయుడు అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గొర్రెల శ్రీధర్ అన్నారు, ఎంపీ రామ్మోహన్ నాయుడు పుట్టినరోజును పురస్కరించుకుని తాడేపల్లిగూడెం పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం వృద్ధులకు అన్నదానం చేశారు. శ్రీధర్ మాట్లాడుతూ కుల మతాల కతీతంగా అందరి అభిమానాన్ని చూరగొన్న నాయకుడు రామ్‌మోహన్ అని అన్నారు.

## వైసిపి పాలనలో హత్యలు చేసే వారికి సన్మానాలు, సత్కారాలు

వైసీపీ పాలనలో హత్యలు, అరాచకాలు, దాడులు చేసే వారికే పదోన్నతులు లభిస్తాయని తాడేపల్లిగూడెం టీడిపి నియో జకవర్గ కన్వీనర్ వలవల మల్లికార్జునరావు అన్నారు. ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గడిచిన మూడున్నరేళ్లుగా రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలపై సీఎం జగన్ ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. దాడులకు పాల్పడుతున్న వారికి సన్మానాలు, సత్కారాలు చేయడం ప్రభుత్వా నికి ఆనవాయితీగా వస్తుంది అన్నారు. మాచర్లలో పార్టీ కార్య కర్తలు, నాయకులపై వైసీపీ నేతల దాడులు దారుణమన్నారు.

లక్ష్యం

### చంద్రబాబును సీఎం చేయాలి

రానున్న ఎన్నికల్లో టీడిపి అభ్యర్థులను గెలిపించా లని, చంద్రబాబును సీఎం చేయాలని ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ యాదవ నేతలు తీర్మానం చేశారు. కామవరపుకోటలో జరిగిన 5 అసెంబ్లీ నియోజకవర్గ యాదవ ముఖ్యనేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఉత్సాహం

### మనుసున్న మనిషి మాగంటి బాబు: శ్యాం చంద్ర శేషు

జంగారెడ్డిగూడెం దళిత సమర భేరి ర్యాలీలో ఏలూరు పార్లమెంటు మాజీ సభ్యులు మాగంటి బాబు అందరిని పలకరిస్తూ ఉత్సాహంగా కనిపిం చారు. వారికి కావలసిన సౌకర్యాలు, ఆహారం సమకూర్చడం ద్వారా అందరివాడని మరోసారి నిరూపించుకున్నారని అభినందించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్యాం చంద్ర శేషు నిర్వహిం చిన కార్యక్రమంలో మాగంటి బాబు ర్యాలీలో పాల్గొన్నారు. అక్కడికి వచ్చిన అందరికి స్నాక్స్, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఏ కార్యక్రమం జరిగినా ఆయన సందడిగా ఉంటారని కృతజ్ఞతలు తెలిపారు.



LISTEN

జంగారెడ్డి గూడెంలో జరిగిన దళిత సమర భేరి ఉత్సాహంగా సాగింది. మాగంటి బాబు అందరినీ ఉత్సాహపరుస్తూ ప్రత్యేకంగా కనిపించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

పల్నాడులో టీడీపీ వారిపై వైసిపి చేయించిన దాడులు ఫ్యాక్షన్ రాజకీయాలకు అద్దం పడుతున్నాయి. టీడీపీకి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేకే ఇలా చేస్తున్నారు.

- కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి



# ఢిల్లీలో అమరావతి ఉద్యమం ఉధృతం, కిసాన్ సంఘ్ ర్యాలీలో మన రైతులు

మద్దతుగా

దేశ రాజధాని ఢిల్లీలో రాజధాని అమరావతి రైతులు ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నారు. ఇప్పటికే భారీ ఆందోళనలతో కేంద్ర ప్రభుత్వం దృష్టిలో పెడిన అమరావతి నిరసనకారులు తాజాగా ఢిల్లీలోని పెద్దలందరినీ కలిసి వినతిపత్రాలు సమర్పించారు. తాజాగా రాంలీల మైదానంలో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో కిసాన్ గర్జన ర్యాలీలో అమరావతి రైతులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల రైతు సంఘం నాయకులు, రైతులు ఈ ర్యాలీకి హాజరయ్యారు. పంటల మద్దతు ధరకు చట్టబద్ధత, వ్యవసాయ పనిముట్లపై జీఎస్టీ ఎత్తివేత, కిసాన్ సమ్మాన్ నిధి రెట్టింపు, జీఎం ఆవాల పంటకు ప్రభుత్వం ఇచ్చిన అనుమతి ఉపసంహరణ, ఎరువుల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలన్న డిమాండ్లతో ఆందోళన చేపట్టారు. మరోవైపు రాంలీల మైదాన్ వేదికగా అమరావతి రైతులు గళం వినిపించారు. అమరావతి రాజధానికి భూములు ఇచ్చిన విధానం, జగన్ ప్రభుత్వం వచ్చాక చేసిన అన్యాయాన్ని దేశవ్యాప్తంగా హాజరైన రైతులకు జేఏసీ నేతలు వివరించారు. ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వ తీరును ఎండగట్టారు.

అండగా

## 'కిసాన్' అజెండాలో అమరావతి

అమరావతి రాజధాని అంశాన్ని భారతీయ కిసాన్ సంఘ్ తమ అజెండాలో చేర్చింది. రైతులకు అండగా ఉంటామని భారతీయ కిసాన్ సంఘ్ ప్రతిని ధులు వెల్లడించారు. ఈ ర్యాలీలో అమరావతి రైతులు పాల్గొన్నారు.



LISTEN

తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి కుటుంబాన్ని గుంటూరులో సోమవారం పరామర్శిస్తున్న మాజీ మంత్రులు సోమిరెడ్డి, ఆలపాటి, కొల్లు రవీంద్ర తదితరులు




LISTEN

రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలంటూ ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు ఆధ్వర్యంలో సోమవారం గన్నవరం తహసీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీగా వెళ్లి ధర్నా చేపట్టిన టిడిపి నాయకులు

సేవలో

## నారా లోకేష్ దాతృత్వం పేదరాలికి ఇల్లు నిర్మాణం

యువనేత నారా లోకేష్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఇప్పటికే మంగళగిరిలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలను సొంత నిధులతో చేయిస్తున్నారు. ఇటీవలే ఓ ప్రాంతానికి తన సొంత నిధులతో రోడ్లు వేయించి ఇచ్చిన ఆయన, తాజాగా తాడేపల్లి పుష్కర కాలనీకి చెందిన కోనేటి మున్నెమ్మకు తన వంతు సహకారం అందించారు. పుష్కర కాలనీలో తన కూతురితో కలిసి ఉంటున్న మున్నెమ్మకు తాటాకు ఇల్లు నిర్మించి ఇచ్చారు. తనకు గూడు లేదంటూ మున్నెమ్మ ఇటీవల నారా లోకేష్ వద్ద తన గోడు వెల్లబోసుకున్నారు. కనీస ఆవాసం లేకుండా ఇబ్బంది పడుతున్న ఆమెకు ఎలాగైనా నీడ కల్పించాలని సంకల్పించిన తెలుగు యువత నాయకులు ముందుకు కదిలారు. ఇందులో భాగంగానే తాటాకులతో ఇల్లు నిర్మించి, నాపరాయిలు పరిచి ఉండటానికి అనుకూలంగా ఇంటిని మార్చారు. నారా లోకేష్ ఆదేశాల మేరకు వెనువెంటనే స్పందించి ఇద్దరు ఆడవాళ్లకు ఇళ్లు నిర్మించి ఇచ్చిన తెలుగు యువత నాయకుల దాతృత్వాన్ని పుష్కర కాలనీవాసులు కొనియాడుతున్నారు. మున్నెమ్మ మాట్లాడుతూ ఇన్నాళ్లూ ఎన్నో ఇబ్బందులు పడ్డామని, తమకంటూ ఓ గూడు లభించడం ఆనందంగా ఉందన్నారు.

సంక్షిప్తం

ఫిర్యాదు

## మాచర్ల ఘటనలో వైసిపికి పోలీసుల సహకారం

టిడిపి మాచర్ల ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డిని హత్య చేసేందుకు వైసిపి నేతలు పన్నిన కుట్రకు పోలీసుల సహకారం కూడా ఉందని టీడీపీ నాయకులు ఆరోపించారు. మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, దేవినేని ఉమా మహేశ్వరరావు, నక్కా ఆనంద బాబు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, కొల్లు రవీంద్ర, జీవీఎస్ ఆంజనేయులుతో కూడిన బృందం గుంటూరులో రేంజి డీఐజీ సీఎం త్రివిక్రమవర్మకు ఈ మేరకు ఫిర్యాదు చేశారు.

పరామర్శ

## మాచర్ల బాధితులకు టిడిపి నేతల పరామర్శ

మాచర్ల వైసిపి మూకల దాడిలో గాయపడిన కార్యకర్తలను టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు సోమవారం పరామర్శించారు. వారికి ధైర్యంచెప్పి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, టీడీపీ నరసరావుపేట ఇన్‌చార్జి చదలవాడ అరవిందబాబు తదితరులు పాల్గొని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. చంద్రబాబు అండగా ఉన్నారని, అధైర్య పడొద్దన్నారు.

పోరు

## కొప్పుకొండలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

వినుకొండ మండలం కొప్పుకొండ గ్రామ పంచాయతీలో సోమవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది. టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రంలో అరాచకాలు పెరిగాయని, ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని నాయకులు పేర్కొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

చైతన్యరథం

# దక్షిణ కోస్తా



ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేని దుస్థితిలో జగన్ ప్రభుత్వం ఉంది. ప్రజా సంక్షేమం, రాష్ట్ర పురోభివృద్ధి కేవలం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం.
- కందుల నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే

https://www.telugudesam.org/

తెలుసుకోండి

ఇదీ నిజం

## టీడీపీ హయాంలోనే బీసీలకు ప్రాధాన్యత: ముత్తుముల

కంభం మండలం రావిపాడు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. టీడీపీ హయాంలో బీసీలకు అన్ని రంగాలుగా ఆదుకున్నామని ముత్తుముల తెలిపారు.

ఇలాగైతే ఎలా?

## వృద్ధుల పింఛన్లు తొలగించడం సరికాదు: గొట్టిపాటి

అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ బల్లికురవ మండలం కొత్తపాలెంలో పర్యటించారు. గ్రామానికి చెందిన 85 ఏళ్ల వృద్ధురాలు అంజమ్మ తనకు పింఛన్ రావటం లేదని ఎమ్మెల్యే వద్ద వాపోయింది. వేలిముద్ర పడటం లేదని పింఛను తొలగించారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. వెంటనే గొట్టిపాటి రవికుమార్ సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు.

విజ్ఞప్తి

## వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలి

కొవ్వూరు నియోజకవర్గం, విడవలూరు మండలం ముదివర్తి గ్రామంలో టీడీపీ నేతలు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. కొవ్వూరు టీడీపీ ఇన్చార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని వారు కోరారు.



LISTEN

మార్కాపురం పట్టణంలో 8వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ కందుల నారాయణరెడ్డి, తదితర నేతలు

# ఏపీని రాజధాని లేని రాష్ట్రంగా మార్చిన ఘనత వైసిపి ప్రభుత్వానిదే: బొల్లినేని

ఎద్దేవా

ఏపీని రాజధాని లేని రాష్ట్రంగా వైసీపీ ప్రభుత్వం మిగిల్చిందని, ఆంధ్రప్రదేశ్ ను చూసి ప్రపంచమంతా నవ్వుతున్నారని మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు పేర్కొన్నారు. సోమవారం ఉదయగిరి నియోజకవర్గం, దుత్తలూరు పంచాయతీ పరిధిలోని కమ్మవారిపల్లిలో మండల కన్వీనర్ వేలపూడి వెంకటరత్నం ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యేలు బొల్లినేని వెంకట రామారావు, కంభం విజయరామిరెడ్డి, ఇఫ్కో మాజీ చైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చాన్సిలోయిన చెంచలబాబు యాదవ్ పాల్గొన్నారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న మోసాలను వివరిస్తూ కరపత్రాలను పంచారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ప్రజలకు గొప్ప సేవలు చేశారని, ప్రస్తుతం జగన్‌కు ఓటువేసి తప్పు చేశామని ప్రజలు బాధపడుతున్నారన్నారు. అప్పుడే ఇల్లు అయ్యా బట్టి ర్యాలీ వైసీపీ ప్రభుత్వం దోచుకుంటుందని దుయ్యబట్టారు. ఉదయగిరి నియోజకవర్గంలో నాలుగున్నర ఎమ్మెల్యే అయిన మేకపాటి కనీసం పల్లెల్లో పది నిమిషాలు కూర్చుని ప్రజలతో మాట్లాడిన దాఖలాలు లేవని తెలిపారు. జగన్ సుమారు మూడు లక్షల కోట్ల ప్రజా ధనాన్ని దోచుకున్నారని ఆరోపించారు.

తెలుసుకోండి

## ఢిల్లీ కంటే పెద్ద లిక్కర్ స్కాం

దేశంలోనే ఢిల్లీ కంటే పెద్ద లిక్కర్ స్కాం రాష్ట్రంలో జరుగుతోందని, పేర్లు తెలియని బ్రాండ్లతో ప్రజలను దోచుకుంటున్నారని రామారావు విమర్శించారు. చంద్రబాబు హయాంలో కల్పించిన ఇళ్లకు వైసీపీ రంగులు వేసి పబ్లిసిటీ చేస్తున్నారు.



LISTEN

ఉదయగిరి నియోజకవర్గం, కమ్మవారిపల్లిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు బొల్లినేని వెంకట రామారావు, కంభం విజయ రామిరెడ్డి తదితరులు

## పశ్చిమ ప్రాంతానికి అన్యాయం చేసిన జిల్లా వైసిపి నేతలు

మార్కాపురాన్ని జిల్లా చేయకపోవడంతో పశ్చిమ ప్రాంతానికి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కందుల నారాయణరెడ్డి విమర్శించారు. మార్కాపురం పట్టణంలోని 16వ వార్డ్, 51 బూత్ లో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి నారాయణరెడ్డి ప్రజలను పలకరించారు. మార్కాపురాన్ని జిల్లా కాకుండా అడ్డుకున్న చరిత్ర ఈ జిల్లా వైసీపీ నాయకులదని మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మార్కాపురం జిల్లా చేసి తీరుతామని స్పష్టం చేశారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

సొంత చెల్లికి న్యాయం చేయలేని సీఎం జగన్ ఇక రాష్ట్రానికి ఏం చేస్తారు. మాచర్లలో టిడిపి వాళ్లపై దాడులు హేయం. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ఓటుతో బుద్ధి చెబుతారు.
- అమర్నాథ్‌రెడ్డి, టిడిపి రాయలసీమ ఇన్‌చార్జ్



## సంక్షిప్తంగా..

అనంతపురం

### అన్న క్యాంటీన్లనే ధ్వంసం చేస్తున్న దుష్టపాలన ఇది

పేదలకు పట్టెడన్నం పెట్టే అన్న క్యాంటీన్లనే ధ్వంసం చేస్తున్నారంటే రాష్ట్రంలో జగన్ పాలన ఎలా ఉందో అర్థమవుతుందని టిడిపి కళ్యాణదుర్గం ఇన్‌చార్జి మాదినేని ఉమామహేశ్వర నాయుడు అన్నారు. శెట్టూరు కోడిపల్లి పంచాయతీ పల్లివల్లిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కోటంక శ్రీవీరేశ్వర దేవాలయంలో పూజలు చేసి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు.

అనంతపురం

### వైసిపి పాలనలో అప్పులపాలైన రాష్ట్రం

వైసిపి పాలనలో రాష్ట్రం అప్పుల పాలైందని టిడిపి కల్యాదుర్గం మండల అధ్యక్షుడు డి.రామాంజనేయులు అన్నారు. మాజీ ఎమ్మెల్సీ గౌరువరిత ఆదేశాల మేరకు కల్యాదుర్గం మండలం పెద్దకోట్లలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' జరిగింది. వైసిపి ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించి సమస్యలపై టిడిపి లోకేష్ వెంబడుకు విస్తృతంగా ఇవ్వాలని సూచించారు.

అన్నమయ్య

### మొటుకుపల్లిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

చిత్తూరు జిల్లా పీలేరు మండలం వేపులబైలు గ్రామం మొటుకుపల్లెలో సోమవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది. టిడిపి నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ అసమర్థ పాలనను వివరించారు. ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గ బీసీ విభాగ అధ్యక్షుడు వనంతల రాజా, టిడిపి పీలేరు మండల అధ్యక్షుడు వి.రెడ్డెప్పరెడ్డి, కుమార్ నాయుడు, సురేంద్ర నాయుడు పాల్గొన్నారు.



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి లో భాగంగా సోమవారం కడప నగరంలో పర్యటిస్తూ కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న టిడిపి కడప ఇన్‌చార్జి అమీర్‌బాబు, నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి

తిరుపతి

### ప్రతిపక్షమే టార్గెట్‌గా రాష్ట్రంలో వైసిపి హత్యా రాజకీయాలు

రాష్ట్రవ్యాప్తంగా ప్రతిపక్ష నేతలపై హత్యాయత్నం, భౌతిక దాడులకు పాల్పడుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారని టిడిపి తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జి సుగుణమ్మ అన్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఆమె టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 40 మంది టిడిపి నాయకులు, కార్యకర్తలను హతమార్చారని, కేవలం పల్నాడులోనే 13 మందిని పొట్టన పెట్టుకున్నారని వారిద్దరూ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయన్నారు.

# మాటల్లో తప్ప, చేతల్లో కనిపించని మహిళా సాధికారత: టిడిపి

'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' లో టిడిపి నాయకులు ఫరూఖ్, భూమా బ్రహ్మానందరెడ్డి

వైసిపి ప్రభుత్వంలో మహిళా సాధికారత మాటల్లో తప్ప చేతల్లో లేదని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎన్ఎండీ ఫరూఖ్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నంద్యాల పట్టణంలోని క్రాంతినగర్‌లో జరిగింది. మాజీ మంత్రి ఫరూఖ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రాంతినగర్ వాసులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం భూమా, ఫరూఖ్ ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారిద్దరూ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళల అక్క గౌరవం మంటగలిసిందన్నారు. అర్ధరాత్రి కాదు కదా, పట్టపగలే మహిళలు రోడ్లపై తిరగలేని పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. ఆగంతకులు రోడ్లపై వికృతాలు చేస్తుంటే పట్టించుకునే నాథుడు కరువయ్యాడన్నారు. అమ్మ ఒడి పేరుతో కొద్దిమంది మహిళలకు డబ్బు వేస్తూ, నాన్న బుడ్డి పేరుతో నకిలీ మద్యంపై కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి జీవన ప్రమాణాలు దెబ్బతిన్నాయన్నారు.

మండిపాటు

### నంద్యాలలో అభివృద్ధి ఎక్కడ?

నంద్యాలలో టిడిపి చేపట్టిన అభివృద్ధి మినహా శిల్పా హయాంలో అభివృద్ధి శూన్యమని ఫరూఖ్ అన్నారు. జగన్ సర్కార్‌ను, శిల్పా సామ్రాజ్యాన్ని ప్రజలు ముంచేసే రోజులు దగ్గరున్నాయన్నారు.



LISTEN

తంబళ్లపల్లె నియోజకవర్గం గోపిదిన్నె గ్రామంలో సోమవారం జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

# రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసిపి రౌడీమూకల దాడిలో గాయపడిన టీడీపీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది. దాడులకు పాల్పడిన వైసిపి గుండాలను తక్షణమే అరెస్ట్ చేయాలి.

-నారా లోకేష్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి



LISTEN

వేదవతి ప్రాజెక్టు నిర్మించాలని డిమాండ్ చేస్తూ అనంతపురం జిల్లాలోని హాలహర్వి నుంచి గూళ్యం వరకూ పాదయాత్రగా వెళ్తున్న టీడీపీ నాయకులు

ఫైర్

## అప్పులతో రాష్ట్రాన్ని నష్టపరుస్తున్నారు

అప్పులతో రాష్ట్రాన్ని నష్టపరుస్తున్న మోసపూరిత ప్రభుత్వం ఇదని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు. రాజమండ్రిలోని 44వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ పాలవలస వీరభద్రం ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జగన్ మాట నమ్మి ఓట్లేస్తే నిత్యావసర సరకుల ధరలు ఆకాశాన్ని అంటించారని, పన్నులు, ధరల బాదుడుతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు.



వీడియో

## టీడీపీ కార్యకర్తలు అదే పౌరుషాన్ని కొనసాగించాలి

చంద్రయ్య హత్య కేసులో ఎమ్మెల్యే పిన్నెల్లి వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని, చంద్రయ్యను వైసిపి ఎంపీటీసీ నడిబజారులో గొంతు కోసింది వాస్తవం కాదా? అని టీడీపీ మాచర్ల ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు బ్రహ్మారెడ్డి సోమవారం ఓ వీడియో విడుదల చేశారు. 'మా పార్టీ కార్యక్రమాన్ని అడ్డుకుని దాడులు చేశారు. మేం ప్రశాంతంగా ఉన్నా వదిలిపెట్టలేదు. మాచర్లలో టీడీపీ కార్యకర్తలు చూపించిన తెగువ, పౌరుషం కొనసాగించాలి. మిమ్మల్ని కాపాడుకోవడానికి మీరు చూపిన తెగువతో ఇక్కడ పోలీసు వ్యవస్థ సిగ్గుపడాలి. రాష్ట్ర నాయకత్వం మనకు అండగా ఉంటుంది. ప్రత్యేక పరిస్థితుల వల్ల నేను అందుబాటులో లేకపోయినా, త్వరలో అన్నింటికి సమాధానం చెబుతుంది.' అని అన్నారు.

డిమాండ్

## మాచర్ల ఘటనపై డిజిపికి చంద్రబాబు లేఖ

బ్రహ్మారెడ్డికి భద్రత కల్పించాలి
మాచర్ల ఘటనలో పోలీస్ పాత్రపై విచారణ జరిపించాలి

వైసిపి పాశవిక దాడిలో బాధితులను తక్షణమే ఆదుకొని వారికి న్యాయం చేయాలని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు డిమాండ్ చేశారు. వైసిపి గూండాలతో కుమ్మక్కైన పోలీసు అధికారులపై లోతైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు పలు డిమాండ్లతో చంద్రబాబు సోమవారం రాష్ట్ర డిజిపికి 7పేజీల లేఖ రాశారు. అధికార పార్టీ వారి దాడులకు ఇంటెలిజెన్స్ డీజీ, గుంటూరు డీఐజీ, పల్నాడు ఎస్పీ మద్దతు, సహకారంతోనే దాడులు జరిగాయి. ఆ కారణంగానే మీరు మాచర్ల హింసను నియంత్రించలేరు అనేది వాస్తవం కాదా? అని ఆ లేఖలో చంద్రబాబు ప్రశ్నించారు. టీడీపీకి చెందిన బాధితులను అరెస్టు చేయడానికి ఆసక్తి చూపుతున్న పోలీసులు, వైసిపి వాళ్లను ఎందుకు అరెస్టుచేయడం లేదన్నారు? బాధితులకు మద్దతుగా నిలిచి వారికి న్యాయం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పల్నాడు ప్రాంతంలో శాంతి భద్రతలు కాపాడేలా తగు చర్యలు చేపట్టాలని కోరారు. మాచర్ల టీడీపీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మానందరెడ్డికి తగిన భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. మాచర్లలో సెక్షన్ 144 అమల్లో ఉండగ టీడీపీ నేతలు బాధిత టీడీపీ కార్యకర్తల ఇళ్లకు పరామర్శకు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు, ఎమ్మెల్యే పిన్నెలి రామకృష్ణారెడ్డి వైసిపి నిందితులను పరామర్శించడానికి ఎలా అనుమతించారని చంద్రబాబు ప్రశ్నించారు. ఎస్పీ, డిఐజి తమ ప్రెస్ మీట్‌లలో వైసిపి హింసకు సంబంధించిన వాస్తవాలను ఎందుకు దాచారు? ఇంకా, విచారణ కొనసాగుతుండగా టీడీపీకి చెందిన బాధితులను నిందితులుగా పేర్కొంటూ ఫ్యాక్షన్ హింసగా ఎస్పీ, డీఐజీ ఎందుకు ప్రకటించారో చెప్పాలన్నారు. జూలకంటి బ్రహ్మానందరెడ్డిని పోలీసులు మాచర్ల నుండి ఎందుకు పంపించారో చెప్పాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

ఫైర్

## సబ్‌ప్లాన్ నిధులు నవరత్నాలకా?

సబ్‌ప్లాన్ నిధులు పేద దళితులకు ఖర్చు చేయకుండా ప్రభుత్వం నవరత్నాలకు వాడుకోవడం అన్యాయమని, సబ్‌ప్లాన్ నిధులు వారికే ఖర్చు చేయాలని టీడీపీ అధికార ప్రతినిధి మస్తాన్ అక్బర్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలను వైసిపి రద్దు చేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో దళితులకు అండగా పోరాడాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు సీఎం కాగానే, దళితుల నిధులు పూర్తిగా సబ్‌ప్లాన్ ద్వారా ఖర్చు చేస్తామన్నారు.

## బూడిద నీరు కూడా వదలని వైసిపి నేతలు: దేవినేని ఉమా

మైలవరంలో మంత్రి జోగి రమేశ్, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌ల అనుచరులు పంటకాల్వల్లో స్థానిక ఎన్టీటీపీఎస్ బూడిదను వదులుతున్నారని టీడీపీ మైలవరం ఇన్‌చార్జి దేవినేని ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. బూడిద పైపులైన్లను ధ్వంసం చేసి ఇబ్రహీంపట్నంలోని నివాసాల్లోకి నీటిని వదులుతున్నారని పేర్కొన్నారు. బూడిద నీరు చేరిన ఇబ్రహీంపట్నంలోని ప్రాంతాలను సోమవారం ఆయన పరిశీలించారు. తాగునీటిలోకి బూడిద చేరి స్థానికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పంటలు కూడా సరిగ్గా పండట్లేదన్నారు.



LISTEN

పైపులైన్ల ద్వారా బయటకు వచ్చిన బూడిద నీటిని పరిశీలిస్తున్న టీడీపీ మైలవరం ఇన్‌చార్జి దేవినేని ఉమామహేశ్వర రావు


# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1940



భారతీయ నర్తకి యామిని కృష్ణమూర్తి జన్మదినం. భరతనాట్యం, కూచిపూడి, ఒడిస్సీ నృత్యాలలో ఆమె నిష్ణాతురాలు.

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



ఎన్‌టి రామారావు సినిమా నటుడిగా ఉన్నప్పుడు అప్పటి సీఎం పిపి. ఎమ్‌జిఆర్‌లకు విందు ఇచ్చారు.

40 వసంతాల తెలుగుదేశం

# చైతన్యరథం

మంగళవారం, 20 డిసెంబర్ 2022

## రైస్ మిల్లర్ల మొర ఆలకించని సర్కార్

మొండితనం, నిర్లక్ష్యంలో రికార్డు నెలకొల్పుతున్న జగన్ ఇప్పుడు రైస్ మిల్లర్లపై కత్తి కట్టారు. వాళ్లకి ఇవ్వవలసిన బకాయిల విషయంలో చుక్కలు చూపిస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లను తీసేసిన జగన్ సర్కార్ మూడేళ్లుగా బకాయిలు చెల్లించకపోవడం విచారించదగ్గ విషయం. తమ స్వ యోజనాల గురించి తప్ప ఇతరుల గురించి ఆలోచించని జాడిస్ట్ సర్కార్ ఈ విషయంలో వింత వాదనలు తెరపైకి తెస్తున్నది. రాష్ట్రంలో మిల్లర్లకు రెండు వేల కోట్ల బకాయిలు ఉండగా అరకొర, అరకొర పౌరసరఫరాల సంస్థ రూ200 కోట్లు మాత్రం విడుదల చేసి చేతులు దులుపుకొంది. ఈ మొత్తంలో రూ.600 కోట్లు కేంద్రం నుంచి రావాల్సి ఉందని వైసిపి సర్కార్ సాకులు చెప్పటం గమనించదగ్గ విషయం. అయితే మిగతా సొమ్ము చెల్లించమని అడిగితే డబ్బులు లేవంటుంది. నవరత్నాల కోసం అప్పులు చేసి బటన్ నొక్కి కోట్లకు కోట్లు కుమ్మరించే సర్కార్‌కు బకాయిలు చెల్లించటానికి మాత్రం అప్పు చేయదట. మిగతా మొత్తాన్ని విడతల వారీగా అయినా బకాయిలు చెల్లించకపోతే మిల్లులు నడపలేమని యజమానులు గగ్గోలు పెడుతున్న వారి మొర ఆలకించే దిక్కే లేకుండా పోయింది. బకాయిలు రాకపోవడంతో పాటు విద్యుత్ బిల్లుల భారంతో మిల్లులను నడపలేక మూత వేసే పరిస్థితి వచ్చిందని చిన్న మిల్లుల యజమానులు కన్నీరు మున్నీరవుతున్నారు. రైస్ మిల్లర్లకు నాయకత్వం వహిస్తున్న అధికార పార్టీ నేత సైతం బకాయిల విషయంలో మొఖం చాటేశారని అంటున్నారు.

## కొనుగోలు కేంద్రాలే ఏర్పాటు కాలేదు


తుపాను ప్రభావంతో ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు వేలాది ఎకరాల్లో వరి పంట నేలవాలి పోయింది. ప్రస్తుతం మొలకెత్తి గింజలు రాలిపోయే ప్రమాదం ముంచుకొస్తుంది. రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వమే క్వింటాలుకు రూ.1530 వరకు చేసి కొంటామని వైసిపి సర్కార్ ఆర్భాటంగా ప్రకటన చేసింది. కానీ ఇప్పటివరకు ఎక్కడ కొనుగోలు కేంద్రాలు మాత్రం ఏర్పాటు చేసిన దాఖలాలు కనిపించలేదు. ఒకవేళ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన అటుగా వెళ్లేందుకు రైతులు ఆసక్తి చూపటం లేదు. అక్కడికి వెళ్తే నిబంధనల సాకులు చెప్పి ధర తగ్గిస్తారన్న భయంతో ధాన్యాన్ని దళారులకే అమ్మేస్తున్నారు. ఎప్పటికప్పుడు మేమున్నామంటూ హామీలు ఇచ్చి మర్చిపోవడం అలవాటుగా మారింది.

## 'అన్న' ముద్దపై అక్కసు : మూసివుంచినా తీరని కక్ష




శ్రీనివాస ప్రసాద్

పేదవానికి పట్టెడన్నం పెట్టే 'అన్న' క్యాంటీన్‌లపై నిర్బంధం కొనసాగుతోంది. ప్రభుత్వ నిర్బంధం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 'అన్న' క్యాంటీన్‌లు మూతపడ్డాయి. అయినా కొంతమందికి వాటిపై కక్ష తీరలేదు. తెనాలిలో మూతపడిన అన్న క్యాంటీన్‌కు కొంతమంది దుండగులు నిప్పుపెట్టారు. అది గమనించిన స్థానికులు వెంటనే స్పందించి మంటకు ఆర్పివేయటంతో పూర్తిగా దగ్ధం కాకుండా ఆగిపోయింది. మునిసిపల్ ఆస్తిగా వున్న అన్న క్యాంటీన్ కు నిప్పుపెట్టిన సంఘటనపై కమిషనర్ పోలీసులకు ఫిర్యాదు ఇచ్చారు. తెనాలిలో అన్న క్యాంటీన్‌కు నిప్పుపెట్టడం దుండగులు దుశ్చర్య అయినప్పటికీ, గత అనుభవాలను దృష్టిలో వుంచుకుంటే అధికారపార్టీ నాయకుల ప్రమేయాన్ని కొట్టి పారేయలేము. టిడిపి అధినేత చంద్రబాబు స్వంత నియోజకవర్గమైన కుప్పంలో 'అన్న' క్యాంటీన్ ఏర్పాటు సందర్భంగా విధ్వంస కాండ జరిగింది. అక్కడ బయట వేసిన టెంట్‌లకు సైతం దుండగులు నిప్పుపెట్టారు. తెనాలిలో సైతం అదే తరహాలో జరిగి ఉండవచ్చన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రంలో జగన్ కాలంలో రాజకీయ కక్ష సాధింపులు, వేధింపులు తారాస్థాయికి చేరుకున్నాయి. టిడిపి వ్యవస్థాపకుడు అయిన ఎన్టీఆర్ జ్ఞాపకాలను పూర్తిగా తుడిచివేయాలనే కుతంత్రానికి తెరతీశారు. 'అన్న' క్యాంటీన్‌లు లేకుండా చేయటం, ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం పేరును మార్చటం, పలుచోట్ల ఎన్టీఆర్ విగ్రహాలను ధ్వంసం చేయటం వంటి సంఘటనలు ఈ విధ్వంసకర అనుమానాలకు తావిస్తున్నాయి. అయితే ఈ విధమైన సంఘటనల కారణంగా తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో మరింత పట్టుదల, కసి పెరిగింది. ఒక్క అన్న క్యాంటీన్ మూతవేసిన చోట రెండింటిని ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోనూ అన్న క్యాంటీన్‌లను పార్టీ శ్రేణులే స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకున్నాయి.




WATCH

LISTEN

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత టీడీపీ కార్యకర్తలపై మారణకాండ కొనసాగిస్తున్నారు. ప్రజల ఆస్తులతో పాటు ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. పోలీసు వ్యవస్థ పూర్తిగా విఫలమైంది. - జి.ఎరిక్షన్‌బాబు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జ్

## ఏమన్నారంటే



### పోలీసుల సహకారంతోనే దాడులు: ఆనందబాబు

ఎస్పీ, పోలీసుల అధికారులు కొంత మంది సిబ్బంది సహకారంతోనే పల్నాడులో అరాచకాలు జరుగాయని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. ఆయన పోలీసులపై విమర్శనాస్త్రాలు సంధించారు. సెక్షన్ 30 కేవలం ప్రతిపక్ష పార్టీలకే వర్తిస్తుందా అని ప్రశ్నించారు. అధికార పార్టీకి ఒక రూలు, మాకోక రూలా అనేకట్టి న్యాయమన్నారు. మా కార్యకర్తలను మేం పరామర్శించటానికి 144 సెక్షన్ ఉందని చెప్పిన పోలీసులు స్థానిక ఎమ్మెల్యే తమ కార్యకర్తలను పరామర్శించటానికి అనుమతులు ఎలా ఇచ్చారన్నారు. టీడీపీ కార్యకర్తలపై, నాయకులపై తప్పుడు కేసులు పెట్టారన్నారు.



### రాష్ట్రంలో ఫ్యాక్షన్ పాలన అమలు చేస్తున్న జగన్: కొల్లు

ఆంధ్ర రాష్ట్రంలో జగన్ తన బ్రీడ్ మార్క్ అయిన ఫ్యాక్షన్ పాలన అమలు చేస్తున్నారని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. టీడీపీకి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక దాడులు, మారణహోమాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకే దాడులు చేస్తున్నారన్నారు. పల్నాడులో దాదాపు 16 మంది హత్యలకు పాల్పడ్డారన్నారు. న్యాయం చేయాల్సిన పోలీసులు కూడా దుర్మార్గంగా వ్యవహరించారని ఆరోపించారు. జగన్ హత్యా రాజకీయాలకు తెరతీస్తున్నారని మండిపడ్డారు. అధికారుల తమ పరిధి మీరి పనిచేయాలని లేదంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.



### మాచర్ల నియోజకవర్గం పిన్నెల్లి జాగీరా: ఎ.ఎస్.రామకృష్ణ

మాచర్ల నియోజకవర్గం పిన్నెల్లి జాగీరా, నియోజకవర్గాన్ని పిన్నెల్లికి రాసిచ్చారా అని మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ సూటిగా ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ నేతలను, నాయకులను భయభ్రాంతులకు గురి చేసి వైసీపీ గెలవాలన్న వ్యూహంగా కనిపిస్తుందన్నారు. బ్రహ్మారెడ్డి మాచర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా వచ్చినప్పటి నుంచి పిన్నెల్లి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. అభివృద్ధి గాలికొదిలేసి ప్రతిపక్ష నేతలను టార్గెట్ చేస్తూ దాడులు చేయడం సిగ్గుచేటన్నారు. క్రైమ్‌రేట్‌లో ఏపీ ముందు వరుసలో ఉందంటే వైసీపీ ప్రభుత్వానికి సిగ్గుగా లేదా అని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.



### వైసిపిది దుర్మార్గపు పాలన: కాల్వ శ్రీనివాసులు

రాష్ట్రంలో వైసీపీ దుర్మార్గపు పాలన కొనసాగుతుందని మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మండిపడ్డారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. అధికార పార్టీకి సేవ చేస్తున్నారని విమర్శించారు. మాచర్లలో రణరంగం సృష్టించిన వైసీపీ నాయకులు చేస్తున్న అరాచకాలకు జగన్మోహన్ రెడ్డి సిగ్గు పడాలన్నారు. ప్రజాకంటకమైన జగన్ పాలనను రాబోయే రోజుల్లో ప్రజలు కనుమరుగు చేస్తారని జోస్యం చెప్పారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయకత్వంలో చేసిన శపథం నెరవేరేలా టీడీపీ కార్యకర్తలు పని చేయాలని కాల్వ శ్రీనివాసులు పిలుపునిచ్చారు.

## ఇదేం ఖర్మ




కట్టడం కన్నా, కూల్చడం చాలా తేలిక అని జగన్ నిరూపించారు. ప్రశ్నించే జన నేతల ఆస్తుల కూల్చివేతలతో జగన్ అరాచకం 'ఇదేం ఖర్మ'




కార్పొరేషన్లకు నిధులు నిల్ కానీ, పదవులు మాత్రం ఫుల్. జీతాలు అందాల్సిన 'అదరణ' సామాగ్రి తుప్పుపట్టిపోగా చెత్తగా పడేసిన జగన్. 'ఇదేం ఖర్మ' జీతాలు.

# పరిష్కారం చూపండి మహాప్రభో

## చిత్తూరు జిల్లాలో ఏనుగుల గుంపు స్వైర విహారం




చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం, పీఎం తండాలో ఏనుగుల గుంపు స్వైరవిహారం చేస్తున్నాయి. రాగి, వరి పంటలను తిని, తొక్కి పంటలను పూర్తిగా నాశనం చేస్తున్నాయి. ఏనుగుల గుంపు పంట పొలాలను నాశనం చేస్తున్నా అటవీశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి వల్ల కొంతమేర పంట నష్టపోతే ఏనుగుల వల్ల మరింతనష్టాన్ని చవి చూడాల్సి వస్తోందని రైతులు కంటతడి పెట్టుకుంటున్నారు. చేతికందివచ్చిన పంటలను ధ్వంసంచేస్తూ, జీవనాధారమైన పశువులను చంపుతుండటంతో రైతులు లబోదిబోమంటున్నారు.

కనీసం గ్రామాల వైపు గాని, దెబ్బతిన్న పంట పొలాలను చూడడానికి ఏ ఒక్క అధికారి రాలేదన్నారు. ఏనుగుల బెడద నివారించడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని మండిపడుతున్నారు. ఇప్పటికే కొన్ని వేల రూపాయల నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు.
తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన పంట పొలాలకు నష్ట పరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని, తగిన పరిష్కార చూపాలని పీఎం తండా గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/





జలుబు చేసినప్పుడు ఆవిరిపట్టడం వల్ల చాలా ఉపశమనం ఉంటుంది. ఆవిరి పట్టేటప్పుడు వేడినీటిలో కాస్త పసుపు, బామ్‌వేసి ఆవిరిపడితే జలుబు త్వరగా తగ్గుతుంది.

# పనితోపాటే వ్యాయామం



ఇంట్లో ఉన్నంతసేపు క్షణం తీరిక లేని పనులు. విధుల్లోనేమో కదలకుండా కూర్చోవాల్సిన పరిస్థితి. ఇక, వ్యాయామానికి తీరిక ఎక్కడిదంటారు చాలామంది మహిళలు. దానికి కొన్ని పరిష్కారాలున్నాయి. మనం రోజూ ఫోనులో మాట్లాడుతుంటాం. అలాంటప్పుడు ఊరికే కూర్చోకుండా నడుస్తూ మాట్లాడండి. మనకు తెలియకుండానే కాసేపు అడుగులు వేసినవాళ్లవుతాం. కార్యాలయంలో దగ్గరగా ఉన్న సహోద్యోగులతో మాట్లాడాలంటే కూర్చున్నచోటి నుంచి ఫోను చేయకుండా వాళ్ల దగ్గరకు వెళ్లి విషయం చెప్పండి. పనిలో ఏమాత్రం విరామం దొరికినా రెండుమూడు నిమిషాలైనా అడుగులు వేయండి. కార్యాలయంలో అదేపనిగా కూర్చోవాలని లేదుగా! అందుకే అప్పుడప్పుడూ కుర్చీలో కూర్చునే చిన్నచిన్న వ్యాయామాలు చేయండి. పాదాన్ని సవ్య అపసవ్య దిశలో గుండ్రంగా తిప్పండి. చేతుల్ని మూసి తెరవడం, అటూఇటూ తిప్పడం, పైకెత్తడం వంటివి చేయాలి.

వీలైనంతవరకూ మెట్లెక్కేందుకు ప్రాధాన్యం ఇవ్వండి. ఇంట్లో కూడా టీవీ చూస్తున్నప్పుడు కదలకుండా కూర్చోవాలని లేదు. చిన్నచిన్న ఆసనాలు వేస్తూనే టీవీ చూడండి. ఆ సమయంలో తాడాట కూడా ఆడొచ్చు. నిటారుగా నిల్చుని ముందుకు వంగి, పైకి లేవడం. చేతుల్ని పైకెత్తడం ఇలా ఏవైనా చేయొచ్చు. ఈ రోజుల్లో సులువుగా చేసుకునే వ్యాయామాలూ, ఆసనాలకు సంబంధించిన యూట్యూబ్, సీడీలూ దొరికే అందుబాటులో ఉన్నాయి. వాటిని సిద్ధంగా పెట్టుకుంటే సమయం ఉన్నప్పుడల్లా కాసేపు వ్యాయామం చేయొచ్చు.

## ఆరోగ్య చిట్కాలు

**1** రేగు పండ్లలో యాంటీఆక్సిడెంట్స్, ఫైటోకెమికల్స్, పాలీశాకరైడ్స్, ఫ్లేవనాయిడ్స్, సాపోనిన్స్ ఉన్నాయి. ఇవి నరాలను శాంతపరిచి మనం నిద్రపోయేలా చేస్తాయి.



**2** గుడ్డులోని తెల్లసొన, చెంచాడు పంచదార, మొక్కజొన్న పిండి కలిపి ముఖానికి రాసుకుని ఆరనివ్వాలి. తర్వాత మెల్లగా తీసేస్తే మాస్క్‌తో పాటు అవాంఛిత రోమాలు కూడా తొలగిపోతాయి.



**3** టమాటా, నిమ్మరసంతో ముఖానికి ప్యాక్ వేసుకుంటే చర్మంపై జిడ్డు పూర్తిగా వదిలిపోతుంది. అంతేకాదు ముఖంపై ఉన్న నల్లమచ్చలు కూడా తగ్గిపోతాయి. ముఖంపై ర్యాషెస్ లేదా మొటిమలు ఉంటే మాత్రం నిమ్మరసాన్ని ఉపయోగించవద్దు.

## హెల్త్ బిట్స్

### కీళ్ల నొప్పుల్ని తగ్గించే ఫైబర్ ఫుడ్



ఫైబర్ ఎక్కువగా ఉండే తాజా ఆకుకూరలు, కూరగాయలు, ఆపిల్, గింజలు, ఓట్స్ లాంటి ఆహారాల్ని తీసుకోకపోవడం వల్ల మోకాళ్ల నొప్పులు వస్తాయి. టఫ్స్ యూనివర్సిటీ ఆఫ్ బోస్టన్ వారు తాజాగా ఓ సర్వే చేశారు. యాభై ఏళ్లు పైబడిన 4,796 మందిపై పరిశోధన చేశారు. వీరిలో స్త్రీ పురుషులిద్దరూ ఉన్నారు. ఫైబర్ కంటెంట్ తక్కువగా తీసుకున్నవారిలో కీళ్లనొప్పులతో బాధపడుతున్నారని తేలింది. మొత్తానికి యాభై ఏళ్లకు పైబడిన మహిళలు ప్రతిరోజూ 22.4 గ్రాముల ఫైబర్‌ని తీసుకోవాలి. పురుషులైతే 28 గ్రాములు తీసుకోవాలని ఆ పరిశోధకులు చెబుతున్నారు.

## ఈ పోషకాలు అందింతే తల్లీబిడ్డకు చక్కని ఆరోగ్యం



గర్భిణీగా ఉన్నప్పుడు పోషకాహారం తీసుకునే మహిళలు ప్రసవానంతరం పాపాయి సంరక్షణలో పడి, తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. ఇంకొందరైతే, డైటింగ్ పేరుతో ప్రయోగాలు మొదలు పెడతారు. కానీ అప్పుడూ పోషకాహారానికే ప్రాధాన్యం ఇవ్వాలి. బాలింతలకు మాంసకృత్తులూ, విటమిన్లూ, ఖనిజాలు అవసరం. ఇవి సమానంగా అందితే తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారు. ఆహారంలో ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలుండే సాల్మన్, ట్యూనా చేపలు, చికెన్, గుడ్లు, చిక్కుడు జాతి గింజలు తీసుకోవాలి. ఎలాగే ఇనుము, కాల్షియం, పీచు, సంక్లిష్ట పిండి పదార్థాలు అందేలా చూసుకోవాలి. పాపాయికి పాలు పడుతున్నప్పుడు తల్లికి విటమిన్ 'సి' తప్పనిసరి. నారింజ, నిమ్మ, బత్తాయి వంటి నిమ్మజాతి పండ్లు తీసుకోవాలి. గుడ్డు పచ్చసొనలో 'డి' విటమిన్ ఉంటుంది. భోజనంలో దీనిని తీసుకుంటే 'డి' విటమిన్‌తో పాటూ శరీరానికి కావాల్సిన మాంసకృత్తులు కూడా అందుతాయి.



# జాతీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

కులాంతర వివాహాలు ఐదేళ్ళుగా మారుతున్నాయి. ఈ వివాహాల వల్ల ఏటా పదులమంది హత్యలకు గురవుతున్నారు. సామాజికంగా మార్పు వస్తేనే ఇవి ఆగుతాయి. –డై వి చంద్రచూడ్, భారత ప్రధాన న్యాయమూర్తి





# కొనసాగుతున్న ప్రతిష్టంభన రాజ్యసభ నుంచి విపక్షాల వాకౌట్

భారత్-చైనా సరిహద్దు ఘర్షణపై పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా ప్రతిపక్ష ఎంపీలు రాజ్యసభ నుంచి సోమవారం వాకౌట్ చేశారు. వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసీ) వెంబడి డిసెంబరు 9న భారత్, చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణ, గత వారం ఉభయ సభల వరుస వాయిదాలు, అంతరాయాలపై రాజ్యసభలో రచ్చ కొనసాగుతోంది. పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చించాలని విపక్ష నేతలు పలు నోటీసులు ఇచ్చారు. లోక్‌సభలో మల్టీ స్టేట్ కోఆపరేటివ్ సొసైటీస్ (సవరణ) బిల్లు, 2022పై తదుపరి చర్చకు ప్రతిపక్ష ఎంపీల నుంచి ప్రతిఘటన ఎదురుకావచ్చని భావిస్తున్నారు. బహుళ రాష్ట్ర సహకార సంఘాల్లో వ్యాపారం చేసే యంత్రాంగాన్ని బలోపేతం చేసేందుకు ఉద్దేశించిన ఈ బిల్లును డిసెంబర్ 7న ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. డిసెంబర్ 7న ప్రారంభమైన శీతాకాల సమావేశాలు మొత్తం 17 పనిదినాలతో డిసెంబర్ 29 వరకు కొనసాగుతాయి. ఈ సెషన్‌లో 16 కొత్త బిల్లులు కేంద్రం అజెండాలో ఉన్నాయి. కాగా, భారత్-చైనా సరిహద్దు వివాదంపై చర్చకు రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ అనుమతి ఇవ్వకపోవడంతో ప్రతిపక్షాలు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశాయి. చైనా మన భూమిని ఆక్రమిస్తోందని, దీనిపై చర్చిద్దామని కాంగ్రెస్ నేత మల్లికార్జున్ ఖర్గే అన్నారు. 38 వేల చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని చైనా ఆక్రమించిందని యుపిఏలో మంత్రి, ఐయుఎంఎల్ నేత అమ్మద్ 2012లోనే అంగీకరించిన విషయాన్ని గోయల్ గుర్తుచేశారు.

## బర్డ్‌ఫ్లూతో 8 వేల బాతులను చంపే ప్రయత్నం

గత కొన్ని రోజులుగా, కేరళలో బర్డ్ ఫ్లూ కారణంగా తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కొట్టాయం అత్యంత దెబ్బతిన్న ప్రాంతం. దాదాపు ఏడు వేల బాతులకు బర్డ్ ఫ్లూ సోకింది. దీంతో కొట్టాయం జిల్లా అధికారులు ఎనిమిదివేల బాతులు సహా అన్ని దేశీయ పక్షులను చంపే ప్రక్రియను ప్రారంభించారు.



## కల్తీ మద్యం కేసులో పోలీస్ అధికారులు సస్పెన్షన్

బీహార్‌లోని సరన్‌లో కల్తీ మద్యం తాగిన ఘటనలో కనీసం 72 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు ఇసువాపూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సహా ఐదుగురిని సస్పెండ్ చేశారు. అదనపు పోలీసు అధికారులు, సిబ్బంది వ్యవహారశైలిపై పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



## సంస్కృతిపైనే దేశాభివృద్ధి

ఆచారాలు, సంప్రదాయం, సంస్కృతిపై దేశాభివృద్ధి ఆధారపడి ఉంటుందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. భారత దేశం తన ప్రాథమిక సూత్రాలకు కట్టుబడి ఉండాలని, దేశం పురోగమిస్తోందని, మరింత వనరులతో అభివృద్ధి చెందుతోందని ఆయన అన్నారు. ఇది భారతీయులు గర్వించేలా ఉందని ముంబైలో ఆయన అభిప్రాయపడ్డారు.

## ప్రారంభం కాకముందే కుప్పకూలిన వంతెన: రూ.13 కోట్లు వృథా



ఇంకా ప్రారంభం కాకముందే బీహార్‌లో ఓ వంతెన కుప్పకూలింది. దీంతో రూ.13 కోట్లు వృథా అయ్యాయి. బెగుసరాయ్ జిల్లాలో గండక్ నదిపై నాబార్డ్ పథకం కింద 206 మీటర్ల పొడవు ఉన్న వంతెనను నిర్మించారు. 2016లో పనులు మొదలు పెట్టి 2017లో పూర్తి చేశారు. అయితే అప్రోచ్ రోడ్ పనులు ఇంకా చేపట్టకపోవడంతో వంతెనను ప్రారంభించలేదు. వంతెనకు పగుళ్ళు వచ్చిన విషయాన్ని ఇటీవల గుర్తించిన స్థానిక అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. అంతలోనే అది కూలిపోయింది. అయితే ఎటువంటి ప్రాణ నష్టం లేదని తెలిపారు. గత నెలలో నలందా జిల్లాలో నిర్మాణంలో ఉన్న వంతెన కూలడంతో ఓ కూలి మరణించాడు.

## బాలుడు మింగేసిన రిమోట్ బ్యాటరీ తీసిన వైద్యులు

టీవీ రిమోట్ బ్యాటరీని మింగిన రెండేళ్ల బాలుడి శరీరం నుంచి ఆపరేషన్ ద్వారా తీసిన ఉదంతం తిరువనంతపురంలో చోటుచేసు కుంది. ఎండోస్కోపీ ద్వారా బాలుడి కడుపులో ఉన్న టీవీ బ్యాటరీని తొలగించగలిగామని తిరువనంతపురం ఎస్ఏటీ ఆస్పత్రికి చెందిన గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ తెలిపారు. పిల్లవాడు ఇప్పుడు చురుగ్గా ఉన్నాడని చెప్పారు. టీవీ రిమోట్‌లో ఐదు సెంటీమీటర్ల పొడవు, ఒకటిన్నర సెంటీమీటర్ల వెడల్పు ఉన్న బ్యాటరీని బాబు ఆడుకుంటూ మింగేశాడు.

ప్రపంచం

చైతన్యరథం

https://www.telugudesam.org/



పాకిస్థాన్ బాధ్యతాయుత అణు దేశం. ఉగ్రవాదంపై పోరులో భారత్ కంటే మా దేశమే ఎక్కువ త్యాగాలు చేసింది. మా అణ్వస్త్రాలు ఏమీ మౌనంగా ఉండేందుకు కాదు.

- షాజియా మర్రి, పాకిస్థాన్ మంత్రి



LISTEN

ఆదివారం తెల్లవారు జామున దక్షిణ వజీరిస్థాన్ గిరిజన జిల్లా సరిహద్దుల్లో ఉన్న లక్కీ మార్వాట్‌లోని పోలీసు స్టేషన్‌పై ఉగ్రవాదులు దాడి చేశారు.

# తాలిబన్ల బందీలుగా పోలీసులు, టెర్రరిస్టుల పడగనీడలో పాకిస్థాన్

ఏ టెర్రరిస్టులను పెంచుకుని పాకిస్థాన్ మురిసిపోతోందో అదే టెర్రరిజం దురాగతాలతో బాధపడుతుంది. తాజాగా పాకిస్థాన్‌లోని వాయువ్య ప్రావిన్స్ ఖైబర్ పఖ్తుంఖ్వాలో ఆదివారం తాలిబన్ ఉగ్రవాదులు పోలీస్ స్టేషన్‌ను స్వాధీనం చేసుకుని అనేకమందిని బందీలుగా పట్టుకున్నారు. తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులు ప్రావిన్స్‌లోని బన్నూ కంటోన్మెంట్‌లోకి చొరబడి జైలులో ఉన్న వాంటెడ్ టెర్రరిస్టులను విడిపించారని పాకిస్థాన్ పోలీసు అధికారి వార్తా సంస్థ పీటీఐకి తెలిపారు. ఈ ఘటనలో ఒక పోలీసు మృతిచెందగా పలువురు గాయపడ్డారని తెలుస్తోంది. మిలిటరీ ఆపరేషన్ కొనసాగుతున్నందున ఘటన జరిగి 17 గంటలైనా పరిస్థితి ఉద్రిక్తంగానే ఉంది. ఆ తర్వాత వారు తీవ్రవాద వ్యతిరేక శాఖ (సీటీడీ)కి చెందిన భద్రతా సిబ్బందిని బందీలుగా పట్టుకొని కాంపౌండ్‌లోని ఒక విభాగాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఉగ్రవాదులు బయటి నుంచి దాడి చేశారా లేదా లోపల ఉన్న సిబ్బంది నుంచి మందుగుండు సామగ్రిని లాక్కున్నారా అనేది స్పష్టంగా తెలియలేదని బన్నూ పోలీసు ప్రతినిధి మొహమ్మద్ నవీద్ రాయిటర్స్‌తో అన్నారు. కంటోన్మెంట్‌లోని కౌంటర్ టెర్రరిజం డిపార్ట్‌మెంట్ పోలీసు స్టేషన్‌లో అరెస్టు చేసి విచారిస్తున్న మిలిటెంట్లలో ఒకరు పోలీసుల నుంచి ఎకె-47 రైఫిల్‌ను లాక్కుని కాల్పులు జరిపారు. అతను కాంపౌండ్‌ను ఆధీనంలోకి తీసుకున్న భవనం వద్ద ఉన్న ఇతర అనుమానితులను విడిపించాడు. దాంతో మిలిటెంట్లు అంతా కలిసి పలువురు పోలీసులను కూడా బందీలుగా పట్టుకున్నారు. సుబేదార్ మేజర్ ఖుర్షీద్ అక్రమ్‌తో పాటు మరో 8 మంది సిబ్బందిని బందీలుగా పట్టుకున్నారు. పాకిస్థాన్ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఉగ్రవాదం ఒకటని ప్రధాని షెహబాజ్ షరీఫ్ అంగీకరించారు. దేశవ్యాప్తంగా తీవ్రవాద దాడులను నిర్వహించాలని ఉగ్రవాదులను టీటీపీ ఆదేశించింది.

యుద్ధం

## జపాన్ లక్ష్యంతో రెండు బాలిస్టిక్ క్షిపణుల పరీక్ష

ఉత్తర కొరియా జపాన్ లక్ష్యంగా రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. ఉత్తరకొరియా తన పుక్‌గుక్‌సాంగ్-2 క్షిపణిని పరీక్షించే అవకాశం ఉందని రక్షణ నిపుణులు తెలిపారు. జలాంతర్గాముల నుంచి కాల్చవచ్చు, జపాన్‌లోని సైనిక స్థావరాలపై దాడి చేయగలదు.



### నావికాదళ సిబ్బంది కోసం గాలింపు

యుద్ధనౌక మునిగిపోయిన ఘటనలో గల్లంతైన 33 మంది సిబ్బంది కోసం థాయిలాండ్ నావికాదళం పెద్దయెత్తున గాలింపు చర్యలు చేపట్టింది. హెచ్‌టీఎంఎస్ సుఖోథాయ్ యుద్ధనౌక ఇంజిన్ పనిచేయకపోవటంతో తీరానికి 20 నాటికల్ మైళ్ల దూరంలో ఆదివారం అర్ధరాత్రి మునిగిపోయింది. తప్పిపోయిన వారిని కనుగొనడానికి మూడు నౌకాదళ నౌకలు, రెండు హెలికాప్టర్లను పంపారు.

### ట్యాంకర్ పేలి 19 మంది మృతి

అఫ్గాన్ రాజధాని కాబూల్‌కు ఉత్తరాన ఉన్న సొరంగంలో ఇంధన ట్యాంకర్ పేలడంతో ఐదుగురు మహిళలు, ఇద్దరు పిల్లలు సహా కనీసం 19 మంది మరణించారు. 32 మంది గాయపడ్డారు. చాలామంది శిథిలాల కింద చిక్కుకుపోవడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని పర్వాన్ ప్రావిన్స్ ప్రతినిధి సెయిద్ హిమతుల్లా షమీమ్ తెలిపారు.



క్రిస్మస్ సెలవుల కాలంలో కొన్ని కార్మిక సంఘాలు సమ్మెల పేరుతో పలువురిని మరింత కష్టాలకు గురిచేస్తున్నాయి. ప్రధాన సర్వీసుల్లో సమ్మె నివారణ కోసం ప్రభుత్వం సుమారు 1,200 మంది సైనికులను ఉపయోగించబోతోంది. రాబోయే కొన్ని వారాల వ్యవధిలో శీతాకాలపు సమ్మెలతో దిగ్భ్రాంతింపజేయాలని కార్మిక సంఘాలు యోచిస్తున్నాయి.

- రిషి సునాక్

డేంజర్ బెల్స్

## నిర్జనంగా కనిపిస్తున్న చైనా నగరాలు

ఉత్తరం నుంచి దక్షిణం వరకు చైనా పట్టణ కేంద్రాలను తాకిన కోవిడ్ -19 కేసుల పెరుగుదల నుంచి రక్షించుకోవడానికి ప్రజలు ఇంట్లోనే ఉండడంతో చైనాలోని ప్రధాన నగరాల్లోని వీధులు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. టీవీ ఎపిడెమియాలజిస్ట్ వు జున్యు ప్రకారం, కోవిడ్ మరణాలు కూడా ఎక్కువగానే ఉంటున్నాయని, అంత్యక్రియలు నిర్వహించేందుకు శ్మశానవాటికల వద్దకు పెద్దసంఖ్యలో ప్రైవేట్ వాహనాలు క్యూ కడుతున్నాయి అన్నారు.

## చిత్రం

చైతన్యరథం

https://www.telugudesam.org/

మన దేశం బాగుపడాలంటే పిల్లలకు చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ నేర్పించాలి. క్రమశిక్షణ, సమయపాలన పాటించడం వల్లే జపాన్ ఎంతగానో అభివృద్ధి చెందింది.

- పూరి జగన్నాథ్, డైరెక్టర్





2

'తునివు' యాక్షన్ థ్రిల్లర్‌తో సంక్రాంతి బరిలోకి దిగుతున్నారు అజిత్. చిత్ర ప్రచార కార్యక్రమాల్లో భాగంగా రెండో గీతాన్ని విడుదల చేశారు చిత్ర యూనిట్.



### పార్లమెంట్‌లో షూటింగ్ కోసం పర్మిషన్ కోరిన కంగనా

బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ ప్రస్తుతం 'ఎమర్జెన్సీ' అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో విధించిన 'ఎమర్జెన్సీ' ఆధారంగా చేసుకుని ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. ఇందులో ఇందిరా గాంధీ పాత్రని పోషిస్తున్న కంగనా.. ఈ సినిమాకి నిర్మాతగా వ్యవహరిస్తూనే డైరెక్షన్ చేస్తోంది. అయితే ఈ మూవీలోని పలు కీలక సన్నివేశాలని పార్లమెంట్‌లో చిత్రీకరించాలని కంగనా అనుకుంటుందట. అందుకే పార్లమెంట్ పరిసరాల్లో షూటింగ్ కోసమై లోక్‌సభ సెక్రటేరియట్‌లో ఈ చిత్రబృందం అనుమతి కోరిందని సమాచారం. కంగనా టీమ్ అధికారులు పరిగణలోకి తీసుకున్నారని. అయితే పర్మిషన్ వచ్చే అవకాశాలు దాదాపు లేవని తెలుస్తోంది.



### టాలీవుడ్ డైరెక్టర్లుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్న వెర్సటైల్ యాక్టర్

తమిళ్ స్టార్ హీరో ధనుష్ ప్రస్తుతం వరుసగా టాలీవుడ్ సినిమాలు లైన్‌లో పెట్టిన విషయం తెల్సిందే. ప్రస్తుతం వెంకీ అట్లూరి దర్శకత్వంలో సినిమా చేస్తున్నారు ధనుష్. ఈ సినిమాకు సార్ అనే ఇంట్రెస్టింగ్ టైటిల్‌ను ఖరారు చేశారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. ఈ మూవీలో ధనుష్ సరసన సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాలో ధనుష్ మాస్టర్‌గా కనిపించనున్నారు. ఓ ఇంట్రెస్టింగ్ కథతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ సినిమా తర్వాత సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వంలో సినిమా చేస్తున్నారు ధనుష్. ఒక భారీ పీరియాడిక్ డ్రామాగా ఈ సినిమా ఈ సినిమాను ప్లాన్ చేశారట శేఖర్.

## క్రీడలు

భారత్, బంగ్లాదేశ్ మధ్య 2వ టెస్ట్ మ్యాచ్ 22న జరగనుంది.



### రెండో టెస్టుకు కూడా రోహిత్ దూరం

టీమిండియా స్టార్ ఆటగాళ్లు ఒకరి తర్వాత ఒకరు గాయాలపాలవడం జట్టుకు పెద్ద తలనొప్పిగా మారింది. తాజాగా రోహిత్ శర్మ గాయపడటం ఈ సమస్యను మరింత పెద్దది చేసింది. ఈ గాయం కారణంగా రోహిత్ బంగ్లాతో మూడో వన్డే, మొదటి టెస్ట్ రెండింటికీ దూరమయ్యాడు. ఇప్పుడు అతను రెండో టెస్ట్‌లో కూడా ఆడటంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో వన్డేలో రోహిత్ శర్మ స్లిప్‌లో ఫీల్డింగ్ చేస్తున్నాడు. ఎడ్జ్ తీసుకొని తలపైపు వచ్చిన బంతిని పట్టుకునే ప్రయత్నంలో అది అతని బొటనవేలికి బలంగా తాకింది. బొటన వేలి నుంచి రక్తం కారుతుండటంతో మైదానం వీడాడు.

# ఫిఫా గెలిచిన తర్వాత మెస్సీ సంచలన ప్రకటన



ఫిఫా ప్రపంచకప్ సాధించిన తర్వాత కెప్టెన్ లియోనెల్ మెస్సీ తాజాగా సంచలన ప్రకటన జారీ చేశారు. అర్జెంటీనా వర్సెస్ ఫ్రాన్స్ ఫిఫా వరల్డ్ కప్ 2022 మ్యాచ్ తర్వాత అర్జెంటీనా దిగ్గజ ఫుట్ బాల్ లియోనెల్ మెస్సీ తాజా వ్యాఖ్యలు చేశారు. 'నేను జాతీయ ఫుట్ బాల్ జట్టు నుంచి రిటైర్ కావడం లేదు. అర్జెంటీనా ఫుట్ బాల్ జట్టుతో ప్రపంచ కప్ ఛాంపియన్‌గా ఆడాలని కోరుకుంటున్నాను' అని మెస్సీ వెల్లడించారు. దీంతో అర్జెంటీనా కెప్టెన్ మరో ప్రపంచ కప్ ఆడకపోవచ్చు, కానీ అతను రాబోయే అమెరికాలో కోపా లా అమెరికాస్‌కు ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉందని క్రీడాకారులు చెప్తున్నారు. 'ఇది కేవలం నమ్మశక్యం కాదు. దేవుడు నాకు దీని ఇవ్వబోతున్నాడని నాకు ఖచ్చితంగా తెలుసు. ఇది మాకు చాలా సంతోషం కలిగించింది' అని మెస్సీ అన్నారు. చివరకు ప్రపంచ కప్‌ను గెలుచుకున్న తర్వాత లియోనెల్ మెస్సీ సాకర్ అత్యుత్తమ ఆటగాడిగా నిలిచారు.

చైతన్యరథం





తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఈ నెల 28వ తేదిన కందుకూరు, 29న కావలి, 30 కోవూరు నియోజకవర్గాల్లో పాల్గొనే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున్న తరలిరావాలి.
-బీదా రవిచంద్ర, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

# పుంగనూరులో చల్లా జన్మదిన వేడుకలు

తెలుగుదేశం పార్టీ పుంగనూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చల్లా రామచంద్రారెడ్డి జన్మదిన సందర్భంగా సోమవారం భారీ ఎత్తున వేడుకలు జరిగాయి. తిరుమలలో శ్రీవేంకటేశ్వరుని దర్శించుకొని తిరిగి వచ్చిన చల్లాకు రొంపిచర్ల క్రాస్ వద్ద అభిమానులు గజమాలతో స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చారు. చల్లా స్వగృహం చేరుకునే వరకూ దారి పొడవునా పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రత్యేకించి యువకులు భారీ ర్యాలీగా కొనసాగారు. రాష్ట్రంలో ఎంతో ప్రాధాన్యత ఉన్న పుంగనూరు నియోజక వర్గంలో గతంలో మున్నెన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున జనం తరలి రావటం టీడీపీ శ్రేణులను ఆనందంలో ముంచెత్తింది.





## మాచర్ల ఘటనపై మానవ హక్కుల కమీషన్‌కు ఫిర్యాదు

మాచర్ల సంఘటనలో పోలీసుల ప్రమేయంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపాలని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. రాజ్యాంగపరమైన తమ విధుల నిర్వర్తించడంలో నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈమేరకు జాతీయ మానవహక్కుల కమిషన్ కు వర్ల రామయ్య సోమవారం లేఖ రాశారు. పోలీసుల నిర్లక్ష్యంతో రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయని వర్ల చెప్పారు. అధికార పార్టీతో కొంతమంది పోలీసులు కుమ్మక్కయ్యారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో పౌరుల హక్కులు హననం జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మాచర్ల ఘటనే అందుకు నిదర్శనమని అన్నారు. ప్రతిపక్ష పార్టీ సభ్యుల గృహాలపై దండెత్తి మహిళలు, పిల్లలు అనే తారతమ్యం లేకుండా భౌతిక దాడులకు పాల్పడుతూ గృహదహనాలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి చేస్తున్న శాంతియుత ర్యాలీపై దాడికి పాల్పడ్డారని ఆయన చెప్పారు. ప్రతిపక్ష నాయకుల ఇళ్లపైన దాడిచేసి, విలువైన ఆభరణాలు సైతం దోచుకుపోయారని వర్ల ఆరోపించారు. దాదాపు అరగంట సేపు సాగిన ఈ దౌర్జన్యకాండ పట్ల పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని చెప్పారు.

## సంక్షిప్తం

### అక్రమ బదిలీలు

న్యాయమూర్తుల బదిలీలపై హైకోర్టులో వాదనలు. రేపు ఉదయం ఢిల్లీకి న్యాయవాదుల జాయింట్ యాక్షన్ కమిటీ. న్యాయమూర్తుల అక్రమ బదిలీలు నిలుపుదల చేయాలంటూ నిరసనలు.

### దాడులు

ఏపీలో గిరిజనులపై దాడులు పెరుగుతున్నట్లు పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో గిరిజనులపై దాడులు, కేసులు తగ్గినా ఏపీలో పెరగటం ఆందోళన కలిగిస్తోంది.

### కేసులు తగ్గలేదు

ఏపీలో యువతి ఆత్మహత్యలు పెరుగుతున్నట్లు పార్లమెంట్‌లో కేంద్రం వెల్లడించింది. 2019లో 6,465 మంది యువతి ఆత్మహత్యలకు పాల్పడ్డారు. 2021 నాటికి ఆ సంఖ్య 8,067కు చేరుకుంది.

## ముట్టడి

విజయవాడ గొల్లపూడిలోని బీసీ సంక్షేమ సంఘం భవనం దగ్గర సోమవారం ఉద్రిక్తత నెలకొంది. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో టీడీపీ బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు ఆ భవనాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు భవనంలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించారు. కొల్లు రవీంద్రతో పాటు వారంతా భవనం ఎదుట నేలపై బైఠాయించారు.



LISTEN

రాయలసీమలోని పెండింగ్ ప్రాజెక్టులను టీడీపీ సీనియర్ నాయకులు సోమవారం పరిశీలించారు. మాజీమంత్రి కాల్వ శ్రీనివాసులుతో పాటు పలువురు పాల్గొన్నారు.

డిమాండ్

## మంత్రి కాకాణి రాజీనామా చేయాలి: సోమిరెడ్డి



సీబీఐ విచారణ పూర్తయ్యేవరకు కోర్టులో డాక్యుమెంట్ల చోరీ కేసులో ప్రధానంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కాకాణి గోవర్ధన్ రెడ్డిని మంత్రిపదవి నుంచి తొలగించాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ మంత్రికి వత్తాసు పలుకుతూ కేసును మాఫీ చేసే ప్రయత్నం చేసిన ఎస్పీ విజయరావును నెల్లూరు నుంచి బదిలీ చేయాలన్నారు.

ఆరోపణ

## వైసిపి నేతలకు పోలీసులు దాసోహం: నసీర్

రాష్ట్ర పోలీస్ శాఖ ముఖ్యమంత్రికి, వంతపాడుతూ వైసీపీనేతలకు దాసోహమైందని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి నసీర్ అహ్మద్ ఆరోపించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బాధితుల్ని ఆదుకోవాల్సిన రక్షకభటులే, భక్షకభటులుగా మారారని విమర్శించారు. ప్రజల్ని, ప్రతిపక్షాలను, మీడియాను వైసీపీప్రభుత్వం పోలీసులసాయంతో అణచివేయాలని చూస్తోందన్నారు.